క్లుప్తంగా

నేడు గడప గడపకు మన ప్రభుత్వం

పామూరు: మండలంలోని దూబగుంట్ల సచివాలయ పరిధిలోని దూబగుంట్ల, వెంకటాపురం గ్రామాల్లో శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ వి.శ్రీనివాసులు తెలిపారు. కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు, వలంటీర్లు పూర్తి సమాచారంతో హాజరుకావాలని కోరారు.

సంక్షేమ పథకాలను ప్రజల దరిచేర్చాలి



వలంటీర్లకు నియామక పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే

కనిగిరి రూరల్: వలంటీర్లు ప్రజలకు, ప్రభుత్వానికి వారధుల్లా పనిచేసి ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందచేయాలని ఎమ్మెల్యే, టీటీడీ పాలక మండలి సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. మున్సిపాలిటీలోని వివిధ వార్డులకు చెందిన ఏడుగురు వలంటీర్లకు గురువారం స్థానిక కార్యాలయంలో ఎమ్మెల్యే చేతుల మీదుగా నియామక పత్రాలు అందచేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హతే ప్రమాణికంగా సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు అందచేయాలన్నారు. ప్రభుత్వ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లి వారికి అందచేయాల్సిన బాధ్యత వలంటీర్లదేనన్నారు. మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్, వైస్ చైర్మన్లు పులి శాంతి గోవర్దన్, మాణిక్యరావు, ఎంపీపీ ప్రకాశం, కమిషనర్ డీవీఎస్ నారాయణరావు, కౌన్సిలర్లు దేవకి రాజీవ్, వేల్పుల వెంకటేశ్వర్లు, దాసరి మురళీ, పులి శ్రీను, షఫీ, అరుణోదర్, లింకన్, బొట్టు శ్రీను, జానీ, పార్టీ పట్టణ అధ్యక్షుడు రంగనాయకులరెడ్డి పాల్గొన్నారు.

ట్రైనింగ్ సెంటర్ ప్రారంభం

కనిగిరి రూరల్: మండలంలోని చాకిరాల, తురకపల్లి గ్రామాల్లో గురువారం నాబార్డ్ ఆధ్వర్యంలో ఎంఈడీపీ శిక్షణ కేంద్రాలను నాబార్డ్ డీడీ వెంకట రమణ ప్రారంభించారు. ఈ సందర్భంగా డీడీ వెంకట రమణ మాట్లాడుతూ శిక్షణ కేంద్రంలో 30 మంది చొప్పున మొత్తం 60 మందికి 15 రోజులు శిక్షణ ఇస్తామన్నారు. ఎల్‌డీఎం యుగంధర్‌రెడ్డి, ఏపీఎం జీవరత్నం, కోఆర్డినేటర్లు కృష్ణా, చంద్రారెడ్డి, ఏలిశా, వీఏఓ పద్మ తదితరులు పాల్గొన్నారు.

200 రోజుల ఉపాధి కల్పించాలి

పీసీపల్లి: ఉపాధిహామీ పథకంలో 200 రోజులు పనులు కల్పించాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బడుగు వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. మండల పరిధిలోని బట్టుపల్లి, బుద్దారెడ్డిపల్లి గ్రామాల్లో గురువారం ఉపాధి కూలీలతో కలిసి ధర్నా నిర్వహించారు. గత బడ్జెట్‌లో ఉపాధిలో రూ. 87వేల కోట్లు కేటాయించగా ప్రస్తుత బడ్జెట్‌లో రూ. 60వేల కోట్లు కేటాయించడం దారుణమన్నారు. కనీస వేతనం రూ. 600 అమలు చేయాలని కోరారు. మేట్లు రాజ్యలక్ష్మి, భవనం శ్రీనివాసులరెడ్డి, కొండ్రెడ్డి శ్రీనివాసులరెడ్డి, నాగార్జున, గోపవరపు కొండమ్మ తదితరులు పాల్గొన్నారు.

కూలీల సంఖ్య పెంచాలి

హనుమంతునిపాడు: ఉపాధి పనుల్లో కూలీల సంఖ్య పెంచాలని ఏపీడీ బి.భాస్కర్‌రావు అన్నారు. మిట్టపాలెంలో జరుగుతున్న ఉపాధి పనులను గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా కూలీల మస్టర్లు పరిశీలించారు. జాబ్ కార్డున్న ప్రతి కూలీకి పని కల్పించాలన్నారు. ఇచ్చిన కొలతల ప్రకారం పనిచేయాలని సూచించారు. అనంతరం ఉపాధి కార్యాలయంలో టీఏలు, ఎఫ్ఏలు, సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఉపాధి పనుల నిర్వహణపై సూచలిచ్చారు. బినామీ మస్టర్లు వేయకుండా పనికి వచ్చిన కూలీకే మస్టర్లు వేయాలన్నారు. ఏపీఓ వెంకటేశ్వర్లు, టీఏలు వెంకట్రావు, కిషోర్, వెంకటేశ్వర్లు, అంకమ్మరావు తదితులున్నారు.

నేటి నుంచి ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలు

కందుకూరు అర్బన్: ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గురువారం నుంచి కందుకూరు మున్సిపాలిటీ పరిధిలో ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుందని కమిషనర్ ఎస్. మనోహర్ తెలిపారు. పట్టణంలో మొత్తం 8 పోలింగ్‌స్టేషన్లు ఉండగా వాటిని జిల్లా పరిషత్ బాలుర, బాలిక పాఠశాలలో ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న కారణంగా రాజకీయ పార్టీలు ఎటువంటి సభలు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహించుకోవడానికి అనుమతి లేదన్నారు. ప్రజాప్రతినిధుల కార్యక్రమంలో అధికారులు పాల్గొనరాదని పేర్కొన్నారు. పట్టణంలో రాజకీయ పార్టీల ఫెక్సీలు, బ్యానర్లను నిషేధిస్తున్నట్లు తెలియజేశారు. ఎన్నికల కోడ్ నిబంధనలు ఉల్లంఘించి కార్యక్రమాలు చేపడితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పట్టణంలోని ఫ్లెక్సీలను, బ్యానర్లను తొలగిస్తున్నట్లు కమిషనర్ పేర్కొన్నారు.

గర్భిణులు పోషకాహారం తీసుకోవాలి

గుడ్లూరు: గర్భిణులు పోషక విలువలు ఉన్న ఆహారం తీసుకుంటే బిడ్డలు ఆరోగ్యవంతంగా ఉంటారని వైద్యాధికారి సాయి ప్రియాంక అన్నారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధానమంత్రి సురక్ష మాతృత్వ యోజనలో భాగంగా 40 మంది గర్భిణులకు సాయి ప్రియాంక వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందచేశారు.

ప్రజా ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్
- పీవీఆర్ పార్క్‌లో ఓపెన్ జిమ్ ప్రారంభం



పీవీఆర్ పార్క్‌లో ఓపెన్ జిమ్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్

కనిగిరి రూరల్: ప్రజా ఆరోగ్యమే లక్ష్యంగా ప్రభుత్వం అనేక కార్యక్రమాలను చేపడుతున్నట్లు ఎమ్మెల్యే, టీటీడీ పాలకమండలి సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. పట్టణంలోని పీవీఆర్ పార్క్‌లో రూ.11 లక్షల మున్సిపల్ నిధులతో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ పట్టణ ప్రజలు, విద్యార్థులు, యువకులు, చిన్నారులు వ్యాయామ పరికరాలతో ఆరోగ్య సంరక్షణ చేసుకునేందుకు ఎంతగానో ఓపెన్ జిమ్ ఉపయోగపడుతుందన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం అని ప్రతి ఒక్కరూ జిమ్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఆకాంక్షించారు. జిమ్ పరికరాల వినియోగంపై మున్సిపల్ సిబ్బంది నిత్యపర్యవేక్షణ ఉంచి, అందరూ సద్వినియోగం చేసుకునేలా చేయాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్, వైస్ చైర్మన్లు పులి శాంతి గోవర్ధన్, మాణిక్యరావు, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, వాసవీసత్ర సముదాయ రాష్ట్ర అధ్యక్షుడు దేవకి వెంకటేశ్వర్లు, కమిషనర్ డీవీఎస్ నారాయణరావు, పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు రంగనాయకుల రెడ్డి, సంగు సుబ్బారెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, కౌన్సిలర్లు వేల్పుల వెంకటేశ్వర్లు, దేవరాజ్, దేవకి రాజీవ్, నక్కా రామకృష్ణా, షఫీ, లింకన్, శ్రీరాం సతీష్, రామనబోయిన శ్రీను, తిరుపతయ్య, జానీ, మీరావలి, శ్రీహరిరెడ్డి, కంటు గురవయ్య, డాక్టర్ రసూల్, భారతీ, సందాని, చెరుకూరి చిన కాశయ్య, మన్సూర్, చెంచులు, బాలకృష్ణారెడ్డి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అన్ని వర్గాలకు గుర్తింపు



జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయీ బ్రాహ్మణులు

సీఎస్‌పురం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అన్ని వర్గాల వారికి తగిన గుర్తింపునిస్తున్నారని నాయీ బ్రాహ్మణ సంఘం కనిగిరి నియోజకవర్గ అధ్యక్షుడు అడియారం వెంకటేశ్వర్లు అన్నారు. దేవాలయ కమిటీల్లో నాయీ బ్రాహ్మణులను కమిటీ సభ్యులుగా నియమించాలని ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో స్థానిక నాయీ బ్రాహ్మణ సంఘం కార్యాలయంలో గురువారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి నాయీ బ్రాహ్మణులు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు నూరు శాతం నెరవేర్చిన ఏకైక ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి చరిత్రలో నిలిచిపోతారన్నారు. దేవస్థాన కమిటీల్లో నాయీ బ్రాహ్మణులకు తగిన ప్రాధాన్యం ఇచ్చిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి నాయీ బ్రాహ్మణులు రుణపడి ఉంటారన్నారు. నాయీ బ్రాహ్మణ సంఘం నాయకులు ఆర్ఎంపీ వైద్యులు శ్రీనివాసులు, మొగళ్లూరి చినకొండయ్య, పసుపులేటి వెంకటేశ్వర్లు, పసుపులేటి అల్లూరయ్య, కోడూరి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

సీఎస్‌పురం: గుండెపోటుతో మృతి చెందిన మృతుని కుటుంబానికి గ్రామస్తులు అండగా నిలిచి రూ.50 వేల ఆర్థికసాయం అందించారు. మండలంలోని ముండ్లపాడు గ్రామానికి చెందిన మేకా ఇసాకు (53) కూలి పని కోసం మంగళవారం బెంగుళూరు వెళ్లాడు. బుధవారం ఉదయం బెంగుళూరులోని శిల్క్‌బోర్డ్ సెంటర్లో బస్ దిగిన వెంటనే గుండెపోటుకు గురై మృతి చెందాడు. ఇసాకు మృతదేహాన్ని గురువారం స్వగ్రామమైన ముండ్లపాడుకు తీసుకువచ్చారు. నిరుపేదలైన మృతుని కుటుంబాన్ని ఆదుకునేందుకు వైఎస్సార్ సీపీ సేవాదళ్ మండల అధ్యక్షుడు పులి రామచంద్రారెడ్డి ముందుకు వచ్చారు. పులి బ్రదర్స్ రూ.10 వేలు, గజ్జల కోటిరెడ్డి రూ.5 వేలు, చీమకుర్తి మస్తాన్ రూ.4 వేల వంతున చందాలు వేసుకుని గ్రామస్తుల సహకారంతో రూ.50 వేలు నగదును ప్రోగు చేసి మృతుని భార్య శ్యాబమ్మకు అందజేశారు. మృతునికి ఇద్దరు కుమార్తెలు, ఇద్దరు కుమారులు ఉన్నారు.

అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా

జనరంజక పాలన

పామూరు: అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జనరంజకపాలన అందిస్తున్నారని ఎమ్మెల్యే, టీటీడీ పాలకమండలి సభ్యుడు బుర్రా మధుసూదన్‌యాదవ్ అన్నారు. మండలంలోని లక్ష్మీనరసాపురం సచివాలయ పరిధిలోని పుట్టంనాయునిపల్లె, రేగిచెట్లపల్లె గ్రామాల్లో గురువారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంక్షేమ పథకాల లబ్ధిని గడప గడపకూ వెళ్లి లబ్ధిదారులకు వివరించి పథకాల బుక్‌లెట్ అందజేశారు. పుట్టంనాయునిపల్లె గ్రామానికి చెందిన రాయవరపు శ్రీను మాట్లాడుతూ ప్రధాన రోడ్డు నుంచి గ్రామంలోకి రోడ్డు సరిగాలేదని ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యేకు తెలపగా..వచ్చే ఆర్థిక సంవత్సరంలో రోడ్డు నిర్మాణం చేపడతామన్నారు. తమ పిల్లలకు వికలాంగ పింఛన్ మంజూరు చేయించాలని వెంకట్రావు కోరగా సదరంలో సర్టిఫికెట్ తెప్పించి పింఛన్ వచ్చేలా చూడాలని వలంటీర్, వెల్ఫేర్ అసిస్టెంట్‌లను ఎమ్మెల్యే ఆదేశించారు. రేగిచట్లపల్లె గ్రామానికి చెందిన సుబ్బరత్తమ్మ తనకు నివేశనా స్థలం ఇప్పించాలని కోరగా వలంటీర్ ద్వారా దరఖాస్తుచేసుకోవాలని అర్హత ఉంటే 4 నెలల్లో మంజూరవుతుందని ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు.

ఆర్థికంగా బలోపేతం కావాలి

ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని ఎమ్మెల్యే బుర్రా అన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకే నవరత్నాల పథకాల పేరుతో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. ఈ పథకాలు కూడా ముఖ్యంగా అమ్మఒడి, విద్యాదీవెన, వసతి దీవెన, చేయూత, ఆసరా మొదలైనవి మహిళలకే దక్కేలా చేస్తున్నారన్నారు. త్వరలో విద్యాదీవెన, పొదుపు మహిళలకు రుణమాఫీ నగదు వారి ఖాతాల్లో ప్రభుత్వం జమచేస్తుందన్నారు. ఎంపీపీ గంగసాని లక్ష్మి, జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగసాని హుసేన్‌రెడ్డి, ఎంపీడీఓ వి.శ్రీనివాసులు, వైస్ ఎంపీపీ ఏసురత్నం, సింగిల్‌విండో చైర్మన్ పువ్వాడి వెంకట సుజాత, కోఆప్షన్ నాయబ్‌రసూల్, పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరి రామిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, సచివాలయాల మండల కన్వీనర్ ఖాదర్‌బాషా, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, తవ్వా మాలకొండారెడ్డి, పోలు సుధాకర్‌రెడ్డి, గాజులపల్లి వెంకటేశ్వరరెడ్డి, బాబు, విజయ్‌శేఖర్, నడిపి వేమయ్య, వెంగయ్యయాదవ్, గవిరెడ్డి రమణారెడ్డి, చెనికల ప్రసాద్, ఇల్లూరి ప్రసాదరెడ్డి, బండారు పెదరత్తయ్య, తిప్పలూరి బ్రహ్మారెడ్డి, చప్పిడి అజయ్, ఇల్లూరి కొండమ్మ, వేముల రాంబాబు, బారాషరీఫ్, పాలేటి ప్రేమ్ పాల్గొన్నారు.



సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్

వైఎస్సార్ సీపీలోకి టీడీపీ నాయకులు



కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే మధుసూదన్‌యాదవ్

పామూరు: మండలంలోని పుట్టంనాయునిపల్లె గ్రామానికి చెందిన టీడీపీ ప్రధాన నాయకులు గురువారం పార్టీని వీడి వైఎస్సార్ సీపీలో చేరారు. పుట్టంనాయునిపల్లెలో గురువారం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగసాని హుసేన్‌రెడ్డి, జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్యల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో గ్రామానికి చెందిన టీడీపీ ప్రధాన నాయకులు గద్దగూటి చిన వేమయ్య, బొల్లా మోహన్, సిందే సుబాని, బైరబోయిన వెంగయ్యలతో పాటు పలువురు నాయకులు టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలో చేరగా వారికి ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్ వైఎస్సార్ సీపీ కండువావేసి సాదరంగా పార్టీలో చేర్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేస్తున్న అభివృద్ధిని చూసే టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో వైఎస్సార్ సీపీలోకి క్యూ కడుతున్నారన్నారు. పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ విజయానికి సైనికుల్లా పనిచేస్తామన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరి రామిరెడ్డి, కో ఆప్షన్ నాయబ్‌రసూల్, నడిపివేమయ్యయాదవ్, మానం వెంగయ్య యాదవ్, గాజులపల్లి వెంకటేశ్వర రెడ్డి, పోలు సుధాకర్‌రెడ్డి, సర్పంచ్ మన్నేపల్లి విజయ్ శేఖర్, చెనికల ప్రసాద్, బారాషరీఫ్ పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక కృషి



శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బుర్రా

పామూరు: ప్రధాన రహదారులు, అంతర్గత రోడ్ల నిర్మాణంతో గ్రామాలకు మహర్దశ పట్టనుందని ఎమ్మెల్యే, టీటీడీ పాలకమండలి సభ్యుడు బుర్రా మధుసూదన్‌యాదవ్ అన్నారు. మండలంలోని ఇనిమెర్ల దర్గా వద్ద 167బీ జాతీయ రహదారి నుంచి పాత ఇనిమెర్ల ఎస్సీ కాలనీ వరకు 15వ ఆర్థికసంఘం, ప్రత్యేక నిధులతో వేయనున్న గ్రావెల్, సీసీరోడ్డు నిర్మాణ పనుల ప్రారంభ శిలాఫలకాన్ని గురువారం ఎమ్మెల్యే బుర్రా ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ప్రాధాన్యతాక్రమంలో ప్రధాన, అంతర్గతరోడ్ల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గ్రామాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నారన్నారు. ఎంపీపీ గంగసాని లక్ష్మి, జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగసాని హుసేన్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరి రామిరెడ్డి, వైస్ ఎంపీపీ ఏసురత్నం, ఎంపీడీఓ వి.శ్రీనివాసులు, సర్పంచ్ సిద్ధమూర్తి లక్ష్మీనారాయణరెడ్డి, బొమ్మన శ్రీనివాసులు, మునగల రామసుబ్బారెడ్డి, దుగ్గిరెడ్డిలక్ష్మీనారాయణరెడ్డి,సీతారామిరెడ్డిపాల్గొన్నారు.

స్వచ్ఛ సంకల్పంలో భాగస్వాములవ్వాలి



అవగాహన కల్పిస్తున్న గ్రీన్ అంబాసిడర్స్

పామూరు: జగనన్న స్వచ్ఛసంకల్పంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కనిగిరి డీఎల్‌పీఓ శోభన్‌బాబు అన్నారు. స్థానిక చెత్త నుంచి సంపద తయారీ కేంద్రంలో పంచాయతీ కార్యదర్శులు, గ్రీన్ అంబాసిడర్లకు తడి పొడి చెత్త వేరుచేయుట, పరిసరాల పరిశుభ్రత, సింగిల్‌యూజ్ ప్లాస్టిక్ నిషేధం, పారిశుధ్యంపై అవగాహన, మొక్కలు పెంచుట, తాగునీటి వృథాను అరికట్టే విధానాలపై అవగాహన కల్పించారు. ఈ అంశాలపై కళాజాత బృందం ప్రదర్శనగా విపులంగా తెలియపరిచారు. కార్యక్రమంలో డీఎల్‌పీఓలునాగేశ్వరరావు, ఆర్ పద్మ, ఎంపీడీఓలు పి.సుజాత, బి.సురేష్, ఈవోఆర్డీ వి.బ్రహ్మానందరెడ్డి, ఎ.బాల సుబ్బయ్య, సర్పంచ్ అల్లూరి రాగమ్మ పాల్గొన్నారు.

పేదలకు దుస్తులు పంపిణీ



పేదలకు దుస్తులు పంపిణీ చేస్తున్న షైన్ ఫౌండేషన్ సభ్యులు

కందుకూరు అర్బన్: పట్టణంలోని శివారు ప్రాంతాలలో నివసిస్తున్న పేదలకు షైన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆ సంస్థ ప్రెసిడెంట్ రహీం మాట్లాడుతూ ఇళ్లల్లో ఉన్న పాత దుస్తులను సేకరించి ఊరి బయట నివసిస్తున్న పేదలకు దుస్తులు పంపిణీ చేసినట్లు తెలిపారు. అలాగే వివిధ ఫంక్షన్లలో మిగిలిన భోజనం వృథా పోకుండా షైన్ ఫౌండేషన్ ప్రతినిధులు సేకరించి పేదలకు భోజనం కూడా పంపిణీ చేశామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు ఖాజీసయ్యద్, బాబు, సుల్తాన్, నయీమ్, ఖాదర్, బాబు పాల్గొన్నారు.

పొగాకులో యాజమాన్య పద్ధతులు పాటించాలి



శివపురంలో రైతులకు అవగాహన కల్పిస్తున్న వేలం నిర్వహణాధికారి

టంగుటూరు: పొగాకు సాగులో ఉత్తమ యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడి సాధించవచ్చని వేలం నిర్వహణాధికారి శ్రీనివాసరావు పేర్కొన్నారు. గురువారం టంగుటూరు వేలం కేంద్రం పరిధిలోని శివపురం గ్రామంలో ఉత్తమ యాజమాన్య పద్ధతులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వేలం నిర్వహణాధికారి మాట్లాడుతూ.. మంచి స్వభావం కలిగిన నేలలు, పచ్చిరొట్ట ఎరువులు, ఇతర సేంద్రియ ఎరువులు వాడటంతోపాటు సరైన మోతాదులో రసాయన ఎరువులు, సల్ఫేట్, పాస్ఫేట్ వినియోగించడం, కలుపు నివారణ చర్యలు, తగిన సమయంలో అంతర సేద్యం ద్వారా పొగాకులో అధిక దిగుబడి పొందవచ్చని వివరించారు. పొగనాట్లు వేసిన రైతులంతా ఫారం- 2, ఫారం- 3 వెంటనే వేలం కేంద్రంలో అందజేయాలని సూచించారు. ఈ నెల 15వ తేదీలోగా దరఖాస్తు చేసుకున్న రైతులకు రూ.10 వేలు వడ్డీ లేని రుణం అందిస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎస్‌జీఓ సునీల్ కుమార్, క్షేత్రాధికారి వెంకట్రావు, క్షేత్ర సహాయకులు కృష్ణ, మౌనికబాయి, పద్మిని, దుర్గాప్రసాద్, శాస్త్రవేత్తలు, కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఉగాది లోగా గృహ నిర్మాణ లక్ష్యాలు పూర్తి చేయాలి



కాలనీలో అధికారులకు సూచనలిస్తున్న ఎస్ఈ జయరామాచారి

సింగరాయకొండ(టంగుటూరు): ఉగాది పర్వదినంలోగా గృహ నిర్మాణ లక్ష్యాలను పూర్తి చేయాలని హౌసింగ్ ఎస్ఈ జయరామాచారి మండల అధికారులను ఆదేశించారు. మండలంలోని సోమరాజుపల్లి పంచాయతీ పకీరుపాలెంలో జగనన్న కాలనీని గురువారం ఆయన పరిశీలించారు. లేఔట్‌లో గృహ నిర్మాణాలు వేగంగా చేపట్టడంపై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం నిర్మిత కేంద్రంలోని ఇసుక డంపును తనిఖీ చేశారు. ఎంపీడీఓ జమీఉల్లా, హౌసింగ్ డీఈ పి.జయరావు, ఏఈ నాగరాజు, గ్రామ సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ఈ క్రాప్ బుకింగ్ పంటల తనిఖీ

హనుమంతునిపాడు: మండలంలోని కూటాగుండ్ల, హాజీపురం గ్రామ సచివాలయ పరిధిలో రైతు భరోసా కేంద్రాల కింద వ్యవసాయ సహాయకులు నమోదు చేసి సూపర్ చెక్‌కు వచ్చిన పొలాల సర్వే నంబర్లు, పంటలను గురువారం ఏఓ బి. సంపత్‌కుమార్ పొలం మీదికి వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా కూటాగుండ్ల, హాజీపురం గ్రామాల్లో రబీ సీజన్‌లో ఈ క్రాప్ చేసిన పొలాలు పంటలు సాగు చేశారా లేదా పరిశీలించారు. ఈ క్రాప్ బుక్ చేసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. ఏఓ సంపత్‌కుమార్, వ్యవసాయ సహాయకులు భారతి, నవ్య, వలంటీర్లు, రైతులు పాల్గొన్నారు.

లక్ష్య సాధనతో ఉన్నత స్థాయికి..



విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతున్న ఎంపీడీఓ

మద్దిపాడు: విద్యార్థి దశ నుంచి ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా నేర్చుకుని లక్ష్య సాధనతో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఎంపీడీఓ ఎస్.సుదీపా సూచించారు. మోటివేషన్ డే సందర్భంగా స్థానిక గీతాంజలి స్కూల్లో గురువారం విద్యార్థులతో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ముందుగా పాఠశాల వ్యవస్థాపకుడు డాక్టర్ కె.రమేష్‌బాబు చిత్రపటానికి నివాళులర్పించారు. ఎంపీడీఓ మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుంచే ఒక లక్ష్యాన్ని ఎంచుకుని పట్టుదలతో చదివితే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చన్నారు. డిప్యూటీ తహసీల్దార్ జి.జగదీష్, ఎస్ఐ పి.అంకమ్మరావు, పాఠశాల కరస్పాండెంట్ కె.భాగ్యలక్ష్మి, డైరెక్టర్ ప్రజ్వల, ప్రిన్సిపాల్ రామాంజనేయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

IN THE DEBTS RECOVERY TRIBUNAL AT VISAKHAPATNAM
Ground & 1st Floor, Sri Narayana Bhawan,
Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020.

O.A. 800 / 2021

Between:
Indian Overseas Bank, Rep.by Its Manager, Chimakurthy Branch, Main Road, Door No.7-319-1, Chimakurthy, Prakasam District ... Applicant Bank
And:
Galla Radha Krishna, S/o Chalamaiah, R/o. H.No.4-3-12(1), Gallavaripalem, Kandukuru Mandal, Prakasam District. ....Defendant

SUMMONS TO DEFENDANT BY PAPER PUBLICATION

To
Defendant : Galla Radha Krishna, S/o Chalamaiah, R/o. H.No.4-3-12(1), Gallavaripalem, Kandukuru Mandal, Prakasam District.,

1) WHEREAS the applicant has instituted an application U/S 19 of the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 against you for the recovery of sum mentioned therein together with current and future interest and other reliefs. You are hereby summoned to appear and file written statement before this Tribunal at 10.30 a.m. or at such time immediately thereafter according to the convenience of Tribunal on 11-05-2023 to answer the claim.
2) You are directed to collect the annexure on your appearance before the Tribunal.
3) If you intend to file any documents, you may file the same with a list along with the written statement.
4) You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a Pleader/Advocate duly instructed.
5) Take notice that, in default of, your appearance on the day mentioned herein before, the proceeding will be heard and determined in your absence.

Given under my hand and seal of this Tribunal on this the 08th day of February, 2023

Signature of the Officer
Authorized to issue summons

IN THE DEBTS RECOVERY TRIBUNAL AT VISAKHAPATNAM
Ground & 1st Floor, Sri Narayana Bhawan,
Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020.

O.A. 1117 of 2019

Between:
Indian Overseas Bank, Rep.by Its Senior Manager, Chimakurthy Branch, Juvvalapalem Road, Chimakurthy - 534 202 ... Applicant Bank
And:
Someneni Malakondaiah ....Defendant

SUMMONS TO DEFENDANT BY PAPER PUBLICATION

To
Defendant: Somineni Malakondaiah, son of Subbarayudu, Z.Uppalapadu Village, Valetivaripalem Mandal, Prakasam District.,

1) WHEREAS the applicant has instituted an application U/S 19 of the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 against you for the recovery of sum mentioned therein together with current and future interest and other reliefs. You are hereby summoned to appear and file written statement before this Tribunal at 10.30 a.m. or at such time immediately thereafter according to the convenience of Tribunal on 19-04-2023 to answer the claim.
2) You are directed to collect the annexure on your appearance before the Tribunal.
3) If you intend to file any documents, you may file the same with a list along with the written statement.
4) You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a Pleader/Advocate duly instructed.
5) Take notice that, in default of, your appearance on the day mentioned herein before, the proceeding will be heard and determined in your absence.

Given under my hand and seal of this Tribunal on this the 08th day of February, 2023

Signature of the Officer
Authorized to issue summons